పోలీసుల ముమ్మర తనిఖీలు

హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తం

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండల పరిధిలో గల అనుమానిత ప్రాంతాల్లో రూరల్ ఎస్సై సంతోషి తన సిబ్బందితో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఒకవైపు భారత్ , పాక్ యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ఎక్కడా కూడా ఎటువంటి చెదురు ముదురు సంఘటన, మతకల్లోహాలు, అనుమానిత వ్యక్తుల సంచారము వంటివి జరగకుండా పోలీసు వ్యవస్థ అప్రమత్తమైంది.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎక్కడికక్కడ వాహన తలిఖీలు, ఆటోలు ,కార్లు క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా ఒరిస్సా ప్రాంతం నుంచి రాష్ట్రానికి వచ్చే మార్గంలో ప్రతి వాహనాన్ని పరిశీలించారు. ఇందులో భాగంగా పలు లాడ్జిలను, రైల్వే స్టేషన్లు బస్టాండ్ వద్ద పోలీస్ జాగిలాలతో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. శాఖా పరంగా ఉన్నతాధికారుల సూచనల మేరకు అనుమానిత ప్రాంతాలతో పాటు అనుమానత వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచి తనిఖీలు చేపట్టినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనబడితే తక్షణమే సమాచారం ఇవ్వాలని ,అలాగే ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులకు ఇల్లులు అద్దెలకి ఇవ్వడం వంటివి చేయకూడదని ఈ విషయంలో పూర్తి వివరాలు సేకరించిన తర్వాతే ఇల్లులు, లాడ్జిలు అద్దెకి ఇవ్వాలని ప్రజలకు కోరారు. అనవసర ప్రయాణాలు చేయవద్దని అలాగే అనుమానిత వ్యక్తులతో చనువుగా ఉండొద్దని పోలీసులు ప్రజలకు సూచించారు.

త్రివిధ దళాల వీరోచిత పోరాటానికి సెల్యూట్

పభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి

విశాలాంధ్ర- గుమ్మలక్ష్మి పురం: దేశం కోసం వీరోచితంగా పోరాటం చేస్తున్న త్రివిధ దళాలకు కురుపాం నియోజకవర్గ ప్రజల తరఫున సెల్యూట్ చేస్తున్నామని ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి అన్నారు. దేశానికి ఆపద వస్తే మేమున్నామంటూ రక్షణ కల్పిస్తున్న ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ దళాలకు పాదాభివందనం చేస్తున్నామన్నారు. క్లిష్ట పరిస్థితులలో శత్రువులకు దీటుగా ఎదురు నిలబడి సమాధానమిస్తున్న సైనికులకు దేశ ప్రజలు మద్దతుగా నిలవాలని పిలుపునిస్తూ, ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, నాయకులు మరడాన తవిటి నాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మే నెలాఖరు నాటికి గృహలక్ష్యాలు పూర్తి కావాలి

ఇంచార్జి జిల్లా కలెక్టరు శోభిక

విశాలాంధ్ర-పార్వతీపురం: మే నెలాఖరు నాటికి గృహ నిర్మాణ లక్ష్యాలు పూర్తి కావాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక స్పష్టం చేశారు. వివిధ శాఖల పనుల ప్రగతిని శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇన్ ఛార్జ్ జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్ష్యాల మేరకు గృహ నిర్మాణం పూర్తి కావాలన్నారు. గృహ నిర్మాణ దశలు త్వరగా మారుటకు సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారుల గృహాల్లోను అనుకున్నంత వేగవంతంగా పనులు జరగడం లేదని, వాటి పట్ల శ్రద్ధ వహించాలన్నారు. జన్ మాన్ పథకంలో ఇంకా 3098 గృహాలు ప్రారంభం కావలసి ఉండటాన్ని ప్రశ్నించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నాయని, ఉపాధి హామీ పథకం కింద పంట గుంతలు తవ్వడం పట్ల దృష్టి సారించాలని ఆదేశించారు. జిల్లాలో 11450 పంట గుంతలు (ఫారం పాండ్ లు) తవ్వాలని లక్ష్యం నిర్దేశించడం జరిగిందని, ఇప్పటికే 9087 మంజూరు చేయగా, 2900 పూర్తి అయ్యాయని తెలిపారు. వేతన శ్రామికుల్లో 15 నుండి 20 శాతం మందిని పంట గుంతల తవ్వకాలకు మళ్లించాలని ఆమె సూచించారు. వేతన శ్రామికులకు కనీసం సరాసరి వేతనంగా రూ. 270 నుండి 290 వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మండలంలో కనీసం ఐదు చెరువులను అమృత్‌సరోవర్ చెరువులుగా మలచుటకు గుర్తించాలని ఆదేశించారు. ఉపాధి హామీ కింద 4500 ఎకరాల్లో ఉద్యాన పంటలు వేయుటకు లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటి వరకు 2146 ఎకరాలు గుర్తించడం జరిగిందని, మిగిలిన భూమిని వెంటనే గుర్తించాలని ఆదేశించారు. వాటికి అంచనాలు తయారు చేయాలన్నారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో గృహ నిర్మాణ సంస్థ ఇన్ ఛార్జ్ ప్రాజెక్టు డైరెక్టర్ డా. పి ధర్మ చంద్రా రెడ్డి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె రామ చంద్ర రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్ట్ పై దాడి అమానుషం : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/బెలగాం: జర్నలిస్టులపై దాడులు అమానుషమని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రవికుమార్ ఖండించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జర్నలిస్టులపై దాడులు,అక్రమ కేసులు వంటి విష సంస్కృతికి చెక్ పడాలని,ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్ట వంటివి అని అన్నారు.రాజ్యాంగం కల్పించిన పత్రిక స్వేచ్ఛ హక్కులను కాలరాయడం సిగ్గుచేటు అన్నారు.ఎటువంటి నోటీసులు లేకుండా ఎడిటర్ ఇంట్లో సొదాలు చేయడం సరికాదన్నారు.ఇలాంటి సంఘటన పునరావతం కాకుండా చూడాలని అన్నారు.ప్రజాస్వామ్యం అంటే నియంత హిట్లర్ రాజ్యాన్ని నడుపుతున్న చంద్రబాబు పత్రిక స్వేచ్ఛపై కత్తి పెట్టడం సరైనదే కాదన్నారు.వాస్తవాలను ప్రజల దగ్గరకి క్లే మీడియా వారిపై అధికార దుర్వినియోగం సరైనది కాదన్నారు.సుపరిపాలన అంటే వాస్తవాలు చెప్పే వారి గొంతు నొక్కడం కాదని హెచ్చరించారు.

12న జిల్లావిద్యాశాఖ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదంచేయండి : యూటీఎఫ్

విశాలాంధ్ర-పార్వతీపురం: పాఠశాలల పునర్వ్యవస్థీకరణ, ఉపాధ్యాయుల బదిలీ నిబంధనల్లో అసంబద్ధాలను సరి చేయాలని ఈనెల 12న ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) పార్వతీపురం మన్యం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని యూటీఎఫ్ నాయకులు తెలిపారు.దీనికి సంబంధించి శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి రమాజ్యోతికి, కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారికి యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మురళీ మోహనరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్రా భాస్కరరావు, జిల్లా కోశాధికారి కె.మురళి, ఆడిట్ కన్వీనర్ పి.వెంకటినాయుడులు ధర్నా నోటీసు లు అందజేసారు. ఈ ధర్నాలో అధికసంఖ్యలో అన్ని మండలాల నుండి ఉపాధ్యాయులు పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని వారు కోరారు.

కిషోర్ బాలింతల పై ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: కౌమార దశ , కిషోర్ బాలికల శరీరంలో వచ్చే మార్పులతో పాటు నెలవారి వచ్చే ఋతుస్రావంపై బాలికలకు అవగాహన ఉండాలని అప్పుడే వారి ఆరోగ్యం పరిస్థితి శారీరక మార్పులపై ప్రత్యేక శ్రద్ధ ఉండాలని మండల ప్రత్యేక అధికారి ఏం సుధారాణి అన్నారు. శుక్రవారం మండల పర్యటనకు వచ్చిన ఆమె పెద బొండపల్లి గ్రామంలో పర్యటించారు. ఇందులో భాగంగా గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, కౌమార దశ బాలికలతో మమేకమయ్యారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రాజెక్టు పరిధిలో గల కౌమారదశ బాలికలకు, కిషోర్ బాలికల సాధికారిక మనందరి బాధ్యత కార్యక్రమం పై అవగాహన కల్పించారు. కిషోర్ బాలికలతో పాటు తల్లిదండ్రులను ఆయా అంగన్వాడి కేంద్రాలకు పిలిపించి కిషోర్ వికాసం వేసవి సెలవుల్లో అవగాహన విషయంపై చర్చించారు. శరీర పెరుగుదలతో పాటు బాలికల ఎదుగుదలకు ఎంతో కీలకమని ఇటువంటి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ఆరోగ్య విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

విశాలాంధ్ర-సీతానగరం: వేసవి కాలంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని మండల ప్రత్యేక అధికారి (సివిల్ సప్లై డీఎం) ఐ రాజేశ్వరి తెలిపారు.శుక్రవారం ఆమె రక్షిత మంచినీటి పథకాలను పరిశీలించి సచివాలయ సిబ్బందికు పలు సూచనలు చేశారు. దీంతోపాటు రక్షిత మంచినీటి ట్యాంకులను నిర్ణీత సమయంలో శుభ్రం చేయాలని తెలిపారు. గ్రామాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని సక్రమముగా నిర్వహించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని కోరారు. ఆమెతో పాటు ఇంచార్జి ఎంపిడిఓ కుమార్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ గ్రేడ్ టీచర్ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-పార్వతీపురం: సెకండ్ గ్రేడ్ టీచర్ పరీక్షలు రాసే అభ్యర్థుల ఆన్లైన్ శిక్షణకు ఎస్సి. ఎస్టీ అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారిత అధికారి ఈ.అప్పన్న తెలిపారు. టి.ఇ.టి పరీక్ష ఉత్తీర్ణులై, సెకండ్ గ్రేడ్ టీచర్, స్కూల్ అసిస్టెంట్ పరీక్షకు అర్హులైన స్థానికులైన వెనుకబడిన తరగతులు మరియు ఆర్థికంగా వెనకబడిన తరగతుల అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులకు ఆన్లైన్ ద్వారా శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఆసక్తి ఉన్న అభ్యర్థులు డిగ్రీ మార్క్ లిస్ట్, కుల, ఆదాయ, స్థానికత తెలిపే ధ్రువీకరణ పత్రాలు, డియస్సీ కి ఎంపికైన అభ్యర్థులు టి.ఇ.టి.(టీచర్ ఎలిజబులిటి టెస్ట్) మార్క్ లిస్ట్ జెరాక్స్, పాస్ పోర్ట్ ఫోటోలు 2 దరఖాస్తుతో జత చేయాలని సూచించారు. పూర్తి చేసిన ధరఖాస్తులను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయం, ఆర్.సి.యం. స్కూల్, రూం నెంబర్ 8, ఆర్‌టిసి కాంప్లెక్స్ ఎదురుగా పార్వతీపురం నందు పనివేళల్లో సమర్పించాలని కోరారు.

అమరవీరుడు మురళీ నాయక్‌కు ఘన నివాళులు

మురళీ నాయక్ (ఫైల్‌ఫొటో)

విశాలాంధ్ర- పార్వతీపురం/సీతానగరం: దేశం కోసం పోరాడి పాక్ సరిహద్దులోని కశ్మీర్ లో వీరమరణం పొందిన అమరవీరుడు మురళీ నాయక్ కు అన్ని వర్గాల ప్రజలు ఘననివాళులు అర్పిస్తున్నారు. దేశంకోసం ప్రాణాన్ని అర్పించిన సైనికుని గా ఆయన ధైర్యాన్ని అందరూ కొనియాడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సత్యసాయి జిల్లా, గోరంటా మండలం, కళ్ళతండా గ్రామంలో పుట్టిన జవాన్ మురళీ నాయక్ వీరమరణం మన రాష్ట్రానికి గర్వకారణమని అంతా తెలిపారు. 26ఏళ్ల జవాన్ మురళినాయక్ వీరమరణంతో ఆయన అంత్యక్రియలను రాష్ట్ర ప్రభుత్వం అధికారలాంఛనలతో, సైనిక లాంఛనాలతో చేయడానికి అన్ని ఏర్పాట్లను చేస్తుంది.శుక్రవారం మరణించిన ఆయన మృతదేహాన్ని శనివారం స్వగ్రామానికి తెచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మూడేళ్ల క్రితం అగ్నివీర్ లో చేరి, నాసిక్ లో విధులు నిర్వర్తించిన మురళీనాయక్ పాక్ సరిహద్దులో కశ్మీర్ లో జరిగే యుద్ధంలో పాల్గొనాలని అధికారుల ఆదేశాలతో రెండు రోజుల క్రితం వెళ్ళి వీరమరణం పొందారు. పాక్ సరిహద్దులో దేశం కోసం వీరమరణం పొందిన నాయక్ మృతిని మరువలే మని, అమరవీరునికి జోహార్లు అర్పిస్తున్నట్లు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నామని చెప్పారు. మురళీ నాయక్ అమరవీరుడని నియోజక వర్గంలోని అందరూ ఆయనకు నివాళులు అర్పించారు.

శ్రీ రాధాకృష్ణ మందిరంలో ధనుస్సుకు పూజలు

విశాలాంధ్ర-బెలగాం: అయోధ్య బాల రాముడుకై తయారుచేసిన ధనుస్సును శుక్రవారం పార్వతీపురం బెలగాం రైతు బజార్ సమీపంలో గల శ్రీ రాధాకృష్ణ మందిరం వద్ద ఉంచి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా రామబాణం ధనుస్సును మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అయోధ్యలో అయోధ్య-భాగ్యనగర్ సీతారామ సేవా ఫౌండేషన్ ద్వారా గత ఏడాదిన్నరగా ప్రతిరోజూ అన్నదానం చేస్తూ బాలరాముడి సేవలో చల్లా శ్రీనివాస శాస్త్రి అనే భక్తుడు 1కిలో బంగారం, 13 కిలోల వెండితో చెన్నైలో తయారు చేయించిన రామబాణం ధనుస్సును దేశంలోని అన్ని ప్రధాన ఆలయాల్లో, మఠాల్లో, పీఠాల్లో ఉంచి ప్రధానఅర్చకులు, మఠాధిపతిలతో, పీఠాధిపతులతో ప్రత్యేకమైన పూజలు చేయిస్తున్నారు. ఈ పూజా కార్యక్రమంలో శ్రీ రాధాకృష్ణ మందిరం కమిటీ సభ్యులు డాక్టర్ మంచిపల్లి శ్రీరాములు, బత్తుల రమేష్, మంచిపల్లి శ్రీనివాసరావు, మంచి పల్లి హరీష్, బత్తుల లక్ష్మణరావు, మంచిపల్లి నరసింహమూర్తి, సుంద్రు నాగు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పాలకొండ ఆర్టీసీ డిపోలో సమస్యలు పరిష్కరించాలి

ఆర్టీసి ఈయు నాయకులు

విశాలాంధ్ర-పాలకొండ: ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం పాలకొండలో ప్రైవేటు కళ్యణ మండపంలో జరిగింది. ఈసమావేశంలో ముఖ్యఅతిధిగా ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసి ఉద్యోగులకు రావల్సిన పదోన్నతు లకై పెండింగు బకాయిలకోసం, కొత్తబస్సులు కొనుగోలు, సిబ్బంది ని నియమించాలని, సిబ్బందికి ఇటీవల తలెత్తుతున్న పలు సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం ఈయు రాష్ట్రకమిటీ కృషిచేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో మన్యం జిల్లా అధ్యక్షులు యం.శ్రీనివాసరావు, కార్యదర్శి పి.సుందరరావులు మాట్లాడుతూ పాలకొండ డిపోలో చాలా కాలంగా పెండింగు లో ఉన్న కండక్టర్లు, డ్రైవర్లు చార్టులు సినీయారిటీ ప్రకారం వేస్తామని డిపో మేనేజర్ హామి ఇచ్చికూడా ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థంకావడంలేదని, అలాగే పాలకొండ డిపోలో పనిచేస్తున్న అసిస్టెంటు మేనేజర్ (ట్రాఫిక్) డిపోలో ఒక సంఘానికి నాయకుడిగా పనిచేస్తున్నారు. అలాగే పాలకొండ బస్సుకాంప్లేక్సులో సిసి కెమేరాలు లేక జేబు దొంగలు వీరంగం చేస్తున్నారు.బస్సుస్టాండులోకి ప్రవేటు వాహనాలు వస్తున్నా ఆర్టీసి మేనేజ్మెంట్ పట్టించు కోకపోతే వెంటనే మెమోరాండం ఇచ్చి ఆందోళన బాటపట్టాలని నిర్ణయం జరిగిందని తెలిపారు.ఈసమావేశంలో పాల్గొన్న జోనల్ కార్యదర్శి భాసూరు కృష్ణమూర్తి మాట్లాడుతూ డ్యూటీ చార్టుల సమస్యను వెంటనే పరిష్కరించకపోతే విజయనగరం జోన్ జోనల్ ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్ దృష్టికీ తీసుకొనివెళ్తామని తెలిపారు. సమావేశంలో,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి దుర్గారావు,డిపో ప్రెసిడెంట్ ఎవి సాగర్, సెక్రటరీ, ఎల్‌డి నాయుడు వీవీ.రమణ, నాయుడు, కుమార్, రమణ ఎంకె.రావు, ఎస్ఎస్ కూర్, బిజె రావు,అలీబేగు, పాత్రో, శరత్ కుమార్,నారాయణ,రవి, ఉమా, డిపో గ్యారేజ్ కమిటీ నాయకులు, ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం సతీమణి భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కిడారి శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర-అనంతగిరి/పాడేరు: విశాఖపట్నం విచ్చేసిన ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరినీ విమానశ్రయంలో టిడిపి అరకు పార్లమెంటు అధ్యక్షులు మాజీ మంత్రి రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నమ్మకంతో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించిందని నమ్మకాన్ని వమ్ము చేయకుండా గిరిజనుల ఆర్థిక అభివృద్ధి కీ కృషి చేయాలనీ అలాగే ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమంపై ప్రజల్లో తీసుకువెళ్లాలని చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధితోపాటు అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతుందని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మీదేనని అలాగే గిరిజన ప్రాంత సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లే విధంగా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని చైర్మన్ శ్రావణ్ కుమార్ కు నారా భువనేశ్వరి సూచించారు.

నేడు కొత్తపల్లిలో సిపిఐ సమితి సమావేశం

విశాలాంధ్ర-కొయ్యూరు : ఈ నెల 10న కొయ్యూరు మండల సమితి సమా వేశం అంతాడ పంచాయతీ కొత్తపల్లిలో జరుగుతుందని సీపీఐ మండల కార్యదర్శి ఇరవాడ దేముడు తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో దేవుడు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే వివిధ కార్యక్రమాల గురించి ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అల్లూరి సీతారామరాజు జిల్లా సీపీఐ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ హాజరవుతున్నారని తెలిపారు కావున మండలంలో ఉన్న సిపిఐ నాయకులు సానుభూతిపరులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు మహిళా సంఘాలు హాజరుకావాలని ఆయన తెలియజేశారు

హెచ్ఐవి, టిబి పై అవగాహన

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : మండలంలోని అరకు సంత బయలులో శుక్రవారం అల్లూరి కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారపు సంతలో ఎయిడ్స్, టీబి పై ప్రచార అవగాహన ర్యాలీ నిర్వహించిన అనంతరం ఎయిడ్స్ వల్ల కలిగే అనర్థాలపై, ఎయిడ్స్ సోకకుండా ఉండేందుకు తగు చర్యలపై, టీబి వల్ల కలిగే అనర్థాలపై, టీబి పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నాటిక ద్వారా గిరిజనులకు వారపు సంతలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మన్యా సీమ కళాబృందం అధ్యక్షులు అప్పలరాజు, సభ్యులు రామారావు, అచ్చిబాబు, ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరుకుంటున్న ప్రభుత్వ కార్యాలయాలు

విశాలాంధ్ర-బలిజిపేట: బలిజిపేట మండలం ప్రధాన కేంద్రం గల మండల ప్రజా పరిషత్ కార్యాలయం అంతా శిథిలమై పెచ్చులు ఊడే స్థితికి చేరుకున్నాయి. శుక్రవారం ఉదయం కార్యాలయ సిబ్బంది ఎవరి పనులు వారు చేస్తుండగా కార్యాలయం పై భాగం నుండి పెచ్చులు ఊడడం గమనించి ఆఫీసు సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. ఈ భవన నిర్మాణం జరిగి సుమారుగా 36 ఏళ్ళయిందని ఈ కార్యాలయంను మరలా పునర్నిర్మాణం చేయాలని కార్యాలయ సిబ్బంది తెలియజేశారు. ఇందుకు సంబంధించిన అధికారులు స్పందించి కొత్త భవన నిర్మాణం చేయగలరని సిబ్బంది కోరుతున్నారు.

కిశోర బాలికల సాధికారత మన అందరి బాధ్యత

విశాలాంధ్ర-పాడేరు : వేసవి సెలవుల నేపథ్యంలో స్వగ్రామాలకు వచ్చి స్వేచ్ఛగా గడిపే కిషోర్ బాలికల రక్షణపై తల్లిదండ్రులు, సమాజం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని గొందూరు అంగన్వాడి టీచర్ ఎస్ చిన్నారి అన్నారు. శుక్రవారం పాడేరు సచివాలయం 2 లో కిషోరి వికాసం వేసవి సెలవుల కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి సెలవుల్లో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, బాలికలు ఎక్కడికైనా బయటికి వెళ్లేటప్పుడు తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి కావాలని, వారికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదేనని ఆమె స్పష్టం చేశారు. బాలికలు విద్యా, ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రులు పూర్తి భాగస్వామ్యంతో వ్యవహరించాలని పిలు పునిచ్చారు. కిశోర బాలికల సాధికారత మనందరి బాధ్యత అని ఆమె అన్నారు. కార్యక్రమంలో కె ఛాయాదేవి, కె వసంత కుమారి, కె గోవిందమ్మ, ఏ నేమ్ విజయలక్ష్మి, ఆశ జి సుశీల, లలిత,తదితరులు పాల్గొన్నారు.

వల్లంగులకు సీసీ రోడ్డు సదుపాయం

విశాలాంధ్ర-జి.మాడుగుల: మండలంలోని పాలమామిడి పంచాయతీ వల్లంగులకు సీసీ రహదారి నిర్మాణం చేపడుతున్నట్లు సర్పంచ్ ఎస్.రామకృష్ణ తెలిపారు. గ్రామీణ ఉపాధి నిధులు రూ. 8లక్షలతో 1.70 మీటర్ల మేర పొడవు సీసీ రహదారి నిర్మాణానికి శుక్రవారం ఎంపీటీసీ సభ్యుడు గెమ్మెలి అప్పారావుతో కలిసి ఆయన భూమి పూజ చేశారు. దశాల వారిగా పంచాయతీ గ్రామాలకు అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పి.రాజుబాబు, ఎస్.చంటిబాబు, వి.కృష్ణరావు, ఎం.నూకరాజు, ఎం. సోలమోన్‌రాజు, ఎం.దేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

బలిమెల జలాశయం నీటి వినియోగంపై సమావేశం

విశాలాంధ్ర-సీలేరు: ఉమ్మడి వినియోగంలో ఉన్న బలిమెల జలాశయం నీటి వినియోగంపై ఆంధ్ర ఒడిశా అధికారులు సమావేశం ఏర్పాటు చేశారు. 2024 25 నీటి సంవత్సరంలో బలిమెల జలాశయం నుంచి ఏపీ రాష్ట్రాలు ఎంతెంత నీటిని వినియోగించు కున్నారో లెక్కలు కట్టారు. ఆంధ్ర తన వాటాగా 78.5107 టీఎంసీలను, ఒడిస్సా 78.6409 టీఎంసీలు వినియోగించుకున్నట్లు లెక్కలు తేల్చారు. దీని ప్రకారం ఇప్పటి వరకు ఒడిశా ఆంధ్ర కంటే 0.5330 అధికంగా వినియోగించుకున్నట్లు లెక్కలు తేల్చారు. ప్రస్తుతం బలిమెల జలాశయంలో 17.895 టీఎంసీలు, జోరా పుట్ 17.2639 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నట్లు లెక్కలు కట్టారు. ఈనెలఖరి కల్లా రెండు జలాశయాల్లో 1.7 టీఎంసీలు మీరు చేరుతుందని అంచనా వేశారు. దీంతో బలిమెల, జోలాపుట్ ల్లో మొత్తం 36.8589 టీఎంసీలుగా లెక్కించారు. వీటిలో ఆంధ్ర వాటాగా 18.4948 టిఎంసీలు, ఒరిస్సా 18.3644 టీఎంసీలు పంపకాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇరు రాష్ట్రాల అధికారులు పాల్గొన్నారు.

ఏడు కిలోల గంజాయి పట్టివేత

ఇకరు అరెస్టు

విశాలాంధ్ర -జి.మాడుగుల: మండలంలోని కె.కోడాపల్లి పంచాయతీ జన్నెరు గ్రామం లో శుక్రవారం ఒ గిరిజనుడి ఇంట్లో దాచిపెట్టిన ఏడు కిలోల గంజాయిని పట్టుకోని నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ షణ్ముఖరావు తెలిపారు. ఇందుకు సంబంధించి ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ముందస్తు సమాచారంతో జన్నెరు గ్రామానికి చెందిన సోమెలి నూకరాజు ఇంట్లో దాచిపెట్టిన గంజాయిని పట్టుకోని అతనికి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టడం బాలికల భవిష్యత్తుకు వరం

తమ్మంగుల సర్పంచ్ లక్ష్మయ్య

విశాలాంధ్ర-చింతపల్లి: బాల్య వివాహాలను అరికట్టి బాలికలకు బంగారు భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా వాసవ్య మహిళా మండలి చేస్తున్న కృషి అభినందనీయమని తమ్మంగుల సర్పంచ్ సలిమితి లక్ష్మయ్య అన్నారు. బాల్యవివాహాలను అరికట్టడంలో భాగంగా ఐసిడిఎస్ నిర్వహిస్తున్న కిశోర వికాసం వేసవి సెలవుల కార్యక్రమంలో భాగంగా తమ్మంగుల పంచాయతీ లో వాసవ్య మహిళా మండలి ప్రతినిధులు సాగిన చిట్టిబాబు, సాగిన మంగ కుమారి తలారి రాధ, సీనియర్ అంగన్వాడీ కార్యకర్త పెంటమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కిశోర వికాసం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు బాల్య వివాహాలను అరికట్టడం, బడి బయట పిల్లలను బడిలో చేర్పించడం, యువతి యువకులకు వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ ఇప్పించడం, బాల్య వివాహాల వలన కలుగు అనర్థాలపై అవగాహన కల్పించడం, తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఐసిడిఎస్, వాసవ్య మహిళా మండలి ప్రతినిధులు అభినందనీయులన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ముందుగా తమ పంచాయితీలో నిర్వహించడం తమకెంతో గర్వకారణం అన్నారు. మన్యంలో అవగాహన లోపం వలన అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని, విద్యార్థి దశలో బాల బాలికలు బడిబయట ఉండడం వల్ల వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని, అదే విధంగా యువతిత తమలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం, బాల్య వివాహాల వలన భవిష్యత్తులో జరిగే అనర్థాలపై అవగాహన కల్పించడం తదితర కార్యక్రమాలను నిర్వహించడంవల్ల ఈ ప్రాంతంలో యువత సన్మార్గాన్ని ఎంచుకోవడం వల్ల వారి భవిష్యత్తు బాగుపడడమేగాక మంచి సమాజ స్థాపనకు అది దోహదపడు తుందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి, ఆశ కార్యకర్తలతో పాటు కిశోర బాలికలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శివాలయం నిర్మాణానికి భూమి పూజ చేసిన హైకోర్టు అడ్వకేట్

విశాలాంధ్ర-పాచిపెంట : మండలంలో మాతుమూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నైదాన భారతి కుమారుడు హైకోర్టు అడ్వకేట్ అయిన నైదాన శ్రావణ కుమార్ దంపతులు గ్రామంలో శివాలయం నిర్మాణం కొరకు భూమి పూజ శుక్రవారం ప్రారంభించారు. పాచిపెంట గ్రామానికి చెందినవేద పండితులు అడ్డగూడూరు రాంబాబు పూజా కార్యక్రమం చేశారు హై కోర్ట్ అడ్వకేట్ దంపతులు భక్తిశ్రద్ధలతో ఆలయ నిర్మాణం ఏ విధమైన ఆటంకం కలగకుండా నిర్మాణం పూర్తి అయ్యే విధంగా హైకోర్టు అడ్వకేట్ దంపతులు దేవదేవుని ప్రార్థించారు. ఆలయ నిర్మాణం భూమి పూజ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ అదే విధంగా గ్రామ సర్పంచ్ ప్రతినిధి బి ధనుంజయ్ రావు గ్రామ పెద్దలు హాజరయ్యారు.

స్థాపితం : 1952
విశాలాంధ్ర
తెలుగు జాతీయ దినపత్రిక
విలేకరులు కావలెను
విశాలాంధ్ర దినపత్రికకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈ కింది తెలపబడిన మండలాలకు విలేకరులు కావలెను. విశాలాంధ్రలో జర్నలిస్టుగా పనిచేయాలన్న ఆసక్తి గల వారికి అవకాశం కల్పించబడును.
కావాల్సిన ప్రాంతం :
మారేడుమిల్లి
సంప్రదించవలసిన నెం :
డి.యర్రయ్యరెడ్డి, జిల్లా బ్యూరో చీఫ్
7989138129

ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారిని ఎం సుధారాణి సూచించారు. శుక్రవారం మండలంలోని పెదబండపల్లి పంచాయతీ పరిధిలో మన ఇల్లు-మన గౌరవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె లబ్ధిదారులతో మాట్లాడి వారిలో మరింత ఉత్సాహాన్ని నింపారు .సమాజంలో సొంత ఇంటికి ఉన్న గౌరవం ప్రత్యేకమని ,ప్రభుత్వం ఇస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణాలు చేపట్టాలని పిలుపు నిచ్చారు. గతంలో కన్నా ఇంటి నిర్మాణాలకు ప్రభుత్వం రుణ సహాయం కూడా పెంచిందని, అలాగే ఇంకా ఎవరైనా సొంత ఇల్లు నిర్మించుకోవాలని ఆసక్తి ఉంటే త్వరగా దరఖాస్తు చేసుకోవాలని ముఖ్యంగా ఇంటి నిర్మాణాలకు ఎవరికైనా సొంత స్థలం లేకపోతే రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వమే స్థలం ఇస్తుందని తెలిపారు. గ్రామంలో పారిశుధ్య మెరుగుపరిచేందుకు ప్రజలు సహకరించాలని , వేసవిలో ఉపాధి హామీ పనులకు వెళ్తున్న వేతనదారులు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ పర్యటంలో ఆమెతో పాటు ఎంపీడీవో రమేష్, ఈఓపిఆర్డి జీవీ రమణమూర్తి, హౌసింగ్ అధికారులు లబ్ధిదారులు ఉన్నారు.

బాల్యవివాహాలను వల్ల దుష్ఫలితాలపై అవగాహన

విశాలాంధ్ర-బలిజిపేట: కిషోరి వికాసం వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బాల్యవివాహాలను వల్ల దుష్ఫలితాలు గురించి బలిజిపేట గ్రామంలో బలిజిపేట 4 అంగన్వాడి కేంద్రంలో మీటింగు ఏర్పాటు చేయడమైంది. ఈ మీటింగ్‌లో ఏ వయసులోపు వివాహం చేసుకుంటే బాల్య వివాహం అంటారు బాల్య వివాహాలు నిరోధక చట్టం గురించి వివరించడమైంది వీడియోస్ కూడా చూపించడం అయినది సీడీపీఓ ఎస్ సులేఖ, సూపర్‌వైజర్ బి. పద్మ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల టిడిపి అత్యవసర సమావేశం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశానుసారం మండల టీడీపీ అత్యవసర సమావేశం ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలవరం నిర్వాసిత సమస్యలను కూటమి ప్రభుత్వం చేస్తున్న పనితీరు పట్ల ఆర్ అండ్ ఆర్ గ్రామసభల్లో ప్రజలు నుంచి వస్తున్న సమస్యలను ఈ సమావేశంలో చర్చించడం జరిగింది అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే కి సమస్యలపై చరవాణి ద్వారా వివరించడ మైనది. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్ తో ఆర్ అండ్ ఆర్ ఆఫీసర్ తో ఐటిడిపిఓ తో చర్చించి సమస్యలను పరిష్కారం చేసేందుకు తగు చర్యలు చేపడతానని మండల కమిటీకి తెలియజేయడమైనది. కార్యక్రమంలో జడ్పిటిసి వాళ్ల రంగారెడ్డి, ముత్యాల రామారావు, రాష్ట్ర తెలుగు యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొర్రా నరేష్, మాజీ అధ్యక్షులు జంగాల మల్లికార్జునరావు బొర్రా నరసింహారావు, బీరక సూర్యప్రకాష్, ముత్యాల చంద్రశేఖర్, బి.ఆది, ఎం.శంకర్రావు, సత్యనారాయణ, వెంకన్న, ముత్యాలరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్యాలను పూర్తిచేయాలి

విశాలాంధ్ర-సీతానగరం: గృహ నిర్మాణ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారయిన జిల్లా పౌరసరాల సంస్థ జిల్లా మేనేజర్ ఐ రాజేశ్వరి తెలిపారు. శుక్రవారం గుచ్చిమిలో ఇళ్ళ లేఅవుట్,గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని, సచివాలయాన్ని ఆయన సందర్శన చేశారు.గృహ నిర్మాణ లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయ దానికి గృహనిర్మాణంకు అదనపు ఆర్థిక సహాయంను కూడా అందజేసినట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులు గూర్చి ఆరా తీశారు. పంట గుంతలుగూర్చి తెలిపారు. అనంతరం గ్రామంలో అంగ న్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలుచేసి సూచనలు చేశారు. కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడిఓ కుమార్ వర్మ, హౌసింగ్ ఏఈ జానకిరామ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పూర్ణిమా,సెక్రటరీ ధనలక్ష్మి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ ల గౌరవ వేతనాలు, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

పంచాయతీ రాజ్, ఫైనాన్స్ ముఖ్య కార్యదర్శులను కలిసిన ఎంపీపీలు

వేతనాల పెంపు, విడుదలకు హామీ : ఎంపీపీ శెట్టి నీలవేణి

విశాలాంధ్ర-అనంతగిరి: రాష్ట్రంలోని ఎంపీటీసీలు ఎంపీపీల గౌరవ వేతనాలను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ఫైనాన్స్ ముఖ్య కార్యదర్శి పీయోష్ కుమార్ ఐఏఎస్,పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ ఐఏఎస్ లను ఎంపీపీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలువురు ఎంపీపీలు ఈనెల 8న సెక్రటేరియట్లో కలిసి వారి సమస్యలను వివరించడంతోపాటు వినతి పత్రాలను అందజేశారు. రాష్ట్రం లో సుమారు 10 వేల మంది ఎంపీటీసీ సభ్యులు, 649 మంది ఎంపీపీ లకు గడచిన 20 నెలల నుండి రావాల్సిన గౌరవ వేతనాలు విడుదల కాలేదని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ ల దృష్టికి తీసుకొని వెళ్లారు.ఈ మేరకు స్పందించిన ప్రిన్సిపల్ కార్యదర్శి శశిభూషణ్ ఎంపీపీ లతో మాట్లాడుతూ గౌరవ వేతనాలను విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రస్తుతం ఎంపీపీ లకు 6000 ఎంపీటీసీలకు 3,000 గౌరవ వేతనం ఉండగా వాటిని పెంచే దిశగా ఆలోచన చేస్తున్నట్లు ఈ మేరకు చర్చలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. అదేవిధంగా గత ఆర్థిక సంవత్సరం లో చేపట్టిన పనులకు నిధులు విడుదల చేయాలని ఆయన్ను కోరగా పలు సాంకేతి కారణాలతో నిధులు విడుదల కాలేదని సాధ్య సాధ్యలను పరిశీలిస్తామని అన్నారు. అదేవిధంగా ఏజెన్సీ మండలాల్లో ల్యాండ్ రిజిస్ట్రేషన్ చెస్ లో మండల పరిషత్తులకు రావలసిన వాటాను కేటాయించాలని, పెండింగ్ బిల్లును విడుదల చేయాలని ఎంపీపీల యూనియన్ అధ్యక్షులు మేకల హనుమంతరావు, ఎస్ టి వింగ్ అధ్యక్షురాలు శెట్టి నీలవేణి తదితరులు ప్రిన్సిపల్ కార్యదర్శులు దృష్టికి తీసుకుని వెళ్లారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీల సంఘం అధ్యక్షులు, అమరావతి ఎంపీపీ లిమేకల హనుమంతరావులి ఎస్ టి వింగ్ అధ్యక్షురాలు శెట్టి నీలవేణి, ఎంపీపీల సంఘం రాష్ట్ర ప్రతినిధులు సీతానగరం ఎంపీపీ గుర్రాల జోష్నా బెలుగుప్ప ఎం పి పి పెద్దన్న , అమృతలూరు ఎంపీపీ రాపర్ల నరేంద్ర , శ్రీకాకుళం రూరల్ ఎంపీపీ అంబటి శ్రీనివాసరావు క్రోసూరు ఎంపీపీ కోటయ్య నెల్లూరు రూరల్ ఎంపీపీ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రకృతి వ్యవసాయ విస్తరణ ప్రణాళిక

వ్యవసాయ అధికారి తిరుపతిరావు

విశాలాంధ్ర-పాచిపెంట: గ్రామంలో రైతులందరూ తమకున్న విస్తీర్ణంలో కనీసం 10% ఈ సంవత్సరం ప్రకృతి వ్యవసాయం చేయాలని సర్పంచ్ యుగంధర్ పిలుపునిచ్చారు గ్రామంలో ఇంటింటికి నవధాన్యాలు కార్యక్రమంలో పాల్గొంటూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు వ్యవసాయ సిబ్బందితో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ప్రకృతి వ్యవసాయ ప్రయోజనాలను భూసారం పెంపొందించాలంటే నవధాన్యాల ఉపయోగాలను వివరించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ సర్పంచిగా ప్రకృతి వ్యవసాయానికి ఎలాంటి తోడ్పాటునైనా అందిస్తానని సర్పంచ్ యుగంధర్ తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలంటే ప్రజా ప్రతినిధుల తోడ్పాటు చాలా అవసరమని అన్నారు.రాబోయే రోజులలో గ్రామాలలో ప్రాజెక్టర్ల ద్వారా ప్రకృతి వ్యవసాయానికి అవగాహన కల్పిస్తామని అన్నారు. మండలంలోని ప్రకృతి వ్యవసాయం చేసి విజయవంతమైన రైతుల విజయ గాథలను చూపిస్తామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయానికి మొదటి మెట్టు నవధాన్యాలని రైతులందరూ తప్పనిసరిగా పంటకు ముందు నవధాన్యాలను సాగు చేసి భూమిలో కలియదున్నారని కోరారు అనంతరం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి నవధాన్యాల ప్రాశస్త్యాన్ని వివరించారు .ఉపాధి హామీ శ్రామికుల వద్దకు వెళ్లి ప్రకృతి వ్యవసాయానికి తోడ్పాటు అందించాలని పెరటి కూరగాయలు పెంచుకోవాలని ఆరోగ్యవంతమైన జీవితానికి ప్రకృతి వ్యవసాయం ఎంతో అవసరమని తెలిపారు. గ్రామంలో సిఆర్పి తిరుపతి నాయుడు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు ఈదిబిల్లి శ్రీను ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రకృతి సేద్య సిబ్బంది గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు. ..

పిఎంఎస్ఎంఎ కార్యక్రమాన్ని గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలి

ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్

ఇందిరా ప్రియాంక. ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ వాసవి

విశాలాంధ్ర-చింతపల్లి: ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ (పిఎంఎస్ఎంఏ) కార్యక్రమాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి ఇందిరాప్రియాంక, ప్రసూతి వైద్య నిపుణురాలు (గైనకాలజిస్ట్) డాక్టర్ వాసవి అన్నారు. ఈ మేరకు ప్రతినెల తొమ్మిదో తారీఖున అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోను, ఏరియా ఆసుపత్రులలోనూ, యు పి హెచ్ సి ల లోను పి ఎం ఎస్ ఎం ఏ కార్యక్రమం జరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గర్భిణీల ఆరోగ్యమే లక్ష్యంగా పలు పథకాలను అమలుపరుస్తోందన్నారు .వాటిలో పి ఎం ఎస్ ఎం ఏ కార్యక్రమం ఒకటన్నారు. స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో శుక్రవారం గర్భిణులకు సంబంధించి ఈ (పి ఎం ఎస్ ఎం ఎ) కార్యక్రమం పై నిర్వహిం చారు..ఈ మేరకు చింతపల్లి, గూడెంకొత్తవీధి మండలంలో పలు గ్రామాలకు చెందిన గర్భిణీలు శుక్రవారం ఉదయమే స్థానిక ఆసుపత్రికి చేరుకున్నారు. గర్భిణులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా ఉండేందుకు ఆస్పత్రి అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా గర్భిణీలకు అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భిణీ లు మూడో నెల నుంచి తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గర్భిణీలకు సంబంధించిన అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించు కోవాలని, అవసరమైన మందు లు వాడాలని సూచించారు. గర్భిణీల ఆరోగ్యమే పి ఎం ఎస్ ఎం ఏ ముఖ్య ఉద్దేశమని,. ప్రతి నెల 9 ,10 వ తేదీల లో జరుగుతున్న ఈ కార్యక్రమం ను క్రమం తప్పకుండా గర్భిణీ లందరూ సద్వినియో గం చేసుకుంటే, ప్రసవ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గిరి యువత అభివృద్ధికి కూటమి కృషి

ప్రణాళిక బద్ధంగా అల్లూరి జిల్లాలో క్రీడల అభివృద్ధి

అరకు, దుంబ్రిగుడలో ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్, స్థలాలు పరిశీలన



విశాలాంధ్ర-అరకులోయ/దుంబ్రిగుడ: గిరిజన యువత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రణాళిక బద్ధంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో క్రీడల అభివృద్ధికి స్పోర్ట్స్ హథారిటీ కృషి చేస్తుందని ఆంధ్ర ప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అని మినీ రవి నాయుడు పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలోని యువతి యువకులను క్రీడాకారులుగా తీర్చిదిద్దాలమే ఉద్దేశంతో అరకు నియోజకవర్గంలోని దుంబ్రిగుడ మండలం అంజోడా గ్రామంలో ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు గత టిడిపి ప్రభుత్వ హాయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేటాయించిన 26. 34 ఎకరాల స్థలంతో పాటు అరకులోని ట్రైబల్స్ స్పోర్ట్స్ పాఠశాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల నుంచి క్రీడాకారులను తయారు చేయడం లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామన్నారు. గత టిడిపి ప్రభుత్వ హాయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్రైబల్ స్పోర్ట్స్ స్కూలుకు కేటాయించిన స్థలాన్ని ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురిచేసింది అన్నారు. దీంతో ఐదేళ్లుగా క్రీడాకారులకు ఉపయోగపడాల్సిన స్థలం నిరుపయోగంగా మారిందన్నారు. అల్లూరి జిల్లాలోని యువతకు ఏ క్రీడకు ప్రాధాన్యతను ఇస్తున్నారో ఆ క్రీడలకు సంబంధించి అత్యుత్తమ క్రీడా వసతులను కల్పించేందుకు స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రణాళికలు రూపొందిస్తున్నమన్నారు. ముఖ్యంగా స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు దాతల సహకారం అవసరమని, పారిశ్రామికవేతలు, వ్యాపారవేత్తలు, క్రీడా ఔత్సాహికులు ట్రైబల్ ఏరియాలో క్రీడా సదుపాయాలను కల్పించేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతోనే క్రీడల అభివృద్ధికి సైతం పి -4 విధానాన్ని అమలు చేయాలని సూచించారు. పి-4 విధానం ద్వారా గిరిజన ప్రాంతాల్లో అత్యుత్తమ క్రీడా సదుపాయాలు కల్పించేందుకు స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అరకు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి దన్ను దొర, అల్లూరి జిల్లా డిఎస్డివో జగన్మోహన్రావు, మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు అబ్రహం, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ అప్పారావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బాబురావు, దుంబ్రిగూడ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు సుబ్బారావు, టి ఎన్ టి యు సి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి స్వామి, తెలుగు యువత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దారకొండలో కిషోర్ వికాసం పై అవగాహన

విశాలాంధ్ర-సీలేరు: జీకే విధి మండలం దారకొండ సిడిపిఓ లక్ష్మీ ఆధ్వర్యంలో కిషోర్ వికాసం పై అవగాహన కల్పించారు. సందర్భంగా బాలికలకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, వాటి వల్ల తలెత్తే ఆరోగ్య నష్టాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కృష్ణవేణి మహిళా పోలీస్ పద్మ, రాజేశ్వరి, అంగన్వాడీలు యశోదమ్మ, లక్ష్మీ, కల్పన, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలి : బికేఎంయు పిలుపు

వేతనదారులకు ఉపాధి భృతి ఇవ్వాలి

పనులు వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలి

పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: ఉపాధి హామీ పథకంలోని వేతన దారులకు ఇప్పటివరకు ప్రభుత్వము పెండింగ్లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేయాలని అలాగే పనులకు వస్తున్న వేతన్లదారులకు 12 నెలలు పాటు వేతన భృతిని కేటాయించాలని, ప్రధానంగా పనులు జరుగుతున్న చోట మౌలిక సదుపాయాలు, టెంట్లు, తాగునీరు, ప్రాథమిక చికిత్స కిట్లు, మజ్జిగ వంటివి అందుబాటులో ఉంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు , కార్యదర్శులు మోహన్ రావు ,సూరయ్యలు అన్నారు. వేతన దారుల అనేక డిమాండ్లను పరిష్కారం చేయాలంటూ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తూ ఈ నెల 12న జరగనున్న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా శుక్రవారం మండలంలోని నర్సిపురం గ్రామంలో నాయకులు పర్యటించి బి కే ఎం యు ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన జరగనున్న చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలని, ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో వేతనదారులు హాజర అవ్వాలని పిలుపు నిచ్చారు. ఉపాధి హామీ పథకంలో మట్టిపనులు చేస్తున్న వేతన దారులకు అనేక సమస్యలు ఉన్నాయని ప్రధానంగా బిల్లులు సకాలంలో అందక ఆందోళన చెందుతున్నారని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని నీరుగాచే ప్రయత్నం చేస్తున్నారని గత ఏడాది బకాయి ఉన్న బిల్లులను తక్షణమే వేతందారులకు విడుదలయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి శ్రామికులకు ఏడాదికి 12,000 రూపా యలు ఉపాధి భృతిని ఇవ్వాలని, పని దినాలను 200 రోజులకు పొడిగించి, వేతన్దారులకు గిట్టుబాటు కూలీ రూ.700లు వచ్చేటట్లు చూసి వలసలను ఆపేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ సందర్భంగా నాయకులు వేతనదారుల తో మాట్లాడి అనేక సమస్యలను తెలుసుకున్నారు.

ప్రయోగశాలగా మారిన విద్యాశాఖ ...

ఏపీటిఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర-పార్వతీపురం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాఠశాల విద్యాశాఖ ఒక ప్రయోగశాలగా మారిందని, పాలకులు ఎవరైనా పాఠశా లలను నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా విఫల ప్రయోగాలు చేపడుతున్నాయని ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లా బాలకృష్ణారావు విమర్శించారు. ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధి కారులు అశాస్త్రీయమైన తొమ్మిది రకాల పాఠశాలలను బలవంతంగా ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘ పిలుపుమేరకు రెండవ దశ ఉద్యమ కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా శాఖ అధ్యక్షుడు మహేష్ ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహించారు. ప్రతిగ్రామంలో ఒకటి నుండి ఐదు తరగతులతో కూడిన మోడల్ ప్రాథమిక పాఠశాల లేదా బేసిక్ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయాలని, తరగతికి ఒక ఉపాధ్యాయుడు చొప్పున నియమించాలని డిమాండు చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 55 ప్రకారం ఉన్నత పాఠశాలలో 45 మంది విద్యార్థులు దాటితే మరో సెక్షన్ మంజూరు చేయాలని, ఆతరువాత ప్రతి 35 మందికి ఒక్కొక్కరు చొప్పున పాఠశాల సహాయకులను నియమించాలని, పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలను ప్రాథమిక పాఠశాలలతో అనుసంధానం చేయాలని, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పాఠశాల స్కూల్ అసిస్టెంట్లు నియమించా లన్నారు. ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో తెలుగు మీడియంని తప్పనిసరిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ధర్నాను చేపట్టారు. అంతేగాక రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు బకాయిపడిన మూడు డి.ఏ.లు గత పిఆర్సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలని నూతన పే రివిజన్ కమిటీని నియమించి కనీసం 30 శాతానికి తగ్గకుండా మధ్యంతర భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా శిబిరంలో వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా సబ్ కమిటీ సభ్యులు జిల్లా కౌన్సిలర్లు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ధర్నా అనంతరం డిమాండ్స్ తో కూడిన మెమోరాండాన్ని జిల్లా కలెక్టరుకు అందజేసినట్లు తెలిపారు.

పిసిరిమామిడి ఆయా నియామకంలో అవకతవకాలు జరిగాయని ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఫిర్యాదు

విశాలాంధ్ర-పాడేరు: ఐసిడిఎస్ ప్రాజెక్ట్ చింతాపల్లి పిసిరి మామిడి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త అంగన్వాడి ఆయా మినీ అంగ న్వాడీ కార్యకర్త పోస్టు కాళీ భర్తీ విషయంపై అవకతవకాలు జరగాయని వంతల అప్పలమ్మ సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సబ్ కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. దీంతో సబ్ కలెక్టర్ ఐసిడిఎస్ అధికారులకు పరిష్కారం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అప్పలమ్మ విలేకరులతో మాట్లాడుతూ చింతాపల్లి ఐసిడిఎస్ పిఓ సూపర్వైజర్ మా దగ్గర ఉన్న సర్టిఫికెట్లను పరిశీలించకుండానే పదవ తరగతి వర్జినల్ సర్టిఫికెట్ లేదని అంగీకార పత్రం ఇచ్చారని ఆరోజు మా సర్టిఫికెట్లను తీసుకెళ్లినప్పటికీ సర్టిఫికెట్లు ఏమి తీసుకోకుండా చూడకుండా లేవని చెప్పడం ఎంతవరకు సమంజసంమని, అంగీకార పత్రం కూడా మా ఇంటి వద్దకు తీసుకొచ్చి అధికారులు ఇచ్చారని దీంతో మేము కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని చెప్పడంతో మరల మీరు అప్లై చేసుకోవాలని చెప్పి ఇంటర్వ్యూ కాల్ లెటర్ ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనాప్పటికీ పిసిరి మామిడి ఆయా పోస్టు నియామకంలో అవకతవకలు జరిగింది కాబట్టి మరల ఇంటర్వ్యూ నిర్వహించి ఎవరు అర్హులో వారికి ఆ పోస్టు ఇవ్వాలని వారు విలేకరుల ముందు బోరున విలపించారు. అలాగే ఈ అవకతవకలకు పాల్పడిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. ఐసిడిఎస్ అధికారులు మాట్లాడుతు ఉసిరి మామిడి అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త అంగన్వాడీ ఆయా పోస్ట్ నియామక అవకతవకలపై ఎంక్వయిరీ చేసి సరి చేస్తామన్నారని ఆమె అన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదం

గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాసరావు

విశాలాంధ్ర-చింతపల్లి : క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధృఢత్వానికి ఎంతో దోహదపడతాయని బిజెపి నాయకుడు, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కదుళ్ళ శ్రీనివాసరావు, అల్లూరి జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు గొర్లె సోమేష్ లు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న యూనిటీ కప్ చింతపల్లి సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా శుక్రవారం హెూరాహెూరీగా జరిగిన చింతపల్లి 40 ప్రోస్, బంధ వీధి జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో చింతపల్లి 40 ప్రోస్ జట్టు విజేతగా నిలిచింది. జట్టు విజయానికి పదవ ఓవర్ ఆఖరు బంతి కి ఒక్క రన్ చేస్తే విజయం వరిస్తుందన్న ఉత్కంఠ భరిత వాతావరణం లో 40 ప్రోస్ కెప్టెన్ చల్లంగి నరేష్ చాకచక్యంగా ఆడి రన్ చేయడంతో విజయం 40 ప్రోస్ క్రీడాకారులను వరించింది. జట్టు విజయంలో బౌలింగ్ లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారుడు తేజను మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా తేజ కు కదుళ్ల శ్రీనివాసరావు, గొర్లి సోమేశ్ ల చేతులమీదుగా మేన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందజేశారు.

మండలంలో విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: అల్లూరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని జైపూర్ జంక్షన్ ప్రధాన కూడలి వద్ద అరకు పాడేరు ప్రధాన రహదారికి ఇరువైపులున్న కల్వర్టును స్థానిక ఎస్సై పాపి నాయుడు ఆధ్వర్యంలో బీడీ బృందం, డాగ్ స్క్వాడ్ తో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పాపినాయుడు మాట్లాడుతూ మండలంలోని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది టీడీపీ బృందం, డాగ్ స్క్వాడ్ బృందం పాల్గొన్నారు.

గిరిశిఖర గ్రామాల్లో కిశోర వికాస కాంతులు

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం: మండలంలోని పి ఆమిటి పంచాయతీ లోగల మొరమ్మగూడ గ్రామంలో కిసోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ థర్డ్ సెషన్ జరిగింది. ఆగ్రామంలోగల కిషోరి బాలికల అందరికీ, బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. ఏ గ్రామంలో బాల్య వివాహం జరగబోతుందనే సమాచారం తెలిసి నట్లయితే దగ్గర్లో గల ఐసిడిఎస్ సిబ్బందికి గాని, 1098 నెంబర్ కి కాల్ చేయవలసిందిగా తెలిపారు.గ్రామంలో గల కిషోరిబాలికలందరూ, జూన్ 10 వరకు ప్రతి మంగళవారం, శుక్రవారం అందరికీ ఆమోదయోగ్యమైన ప్రదేశంలో వేసవి శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈకార్యక్ర మంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం, నుండి ప్రొటెక్షన్ ఆఫీసర్ మిడతన అరసవిల్లినాయుడు, మహిళా పోలీస్ నీలిమ, అంగన్వాడి టీచర్, ఏఎన్ఎం ఆశావర్కర్లు పాల్గొన్నారు.

మలేరియాను అరికట్టడమే మన లక్ష్యం

జిల్లా మలేరియా అధికారి తులసి

విశాలాంధ్ర-చింతపల్లి: మలేరియాను అరికట్టడ మే తమ ముందున్న లక్ష్యమని, అందుకు అనుగుణంగా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటూ స్ప్రేయింగ్ పనులపై దృష్టి సారించినట్లు అల్లూరి జిల్లా మలేరియా అధికారిణి తులసి అన్నారు.. చింతపల్లి ఏజెన్సీలో శుక్రవారం ఆమె సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా గూడెం కొత్తవీధి మండలం సీలేరు సబ్ యూనిట్ పరిధిలోని పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించారు. అక్కడి వైద్యాధికారులతో మలేరియా వ్యాధి పై చర్చించారు. పిహెచ్‌సి పరిధిలో జరుగుతున్న స్ప్రేయింగ్ (పిచికారి) పనులను అసిస్టెంట్ మలేరి యా అధికారులు సత్యనారాయణ, నీలకంఠం నాయుడు, సబ్ యూనిట్ అధికారులు కన్నబాబు, చిట్టిబాబు లతో కలిసి స్ప్రేయింగ్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. జిల్లా వ్యాప్తంగా 1503 గ్రామాలను ఇంతకు చేయడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేసిన గ్రామాల్లో దోమల మందు పిచికారి పనులు(ఏ సి ఎం 5%) చేయాలని నిర్ణయించామన్నారు. గత ఏడాది రెండు కంటే అధికంగా మలేరియా కేసులు నమోదైన గిరిజన గ్రామాల్లో స్ప్రేయింగ్ కొరకు ఎంపిక జరిగిం దన్నారు ఎంపికైన గ్రామాలలో మొదటి విడతగా గత నెల ఏప్రిల్ 15వ తేది నుండి పనులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ఈ నేపథ్యంలో జూన్ 15వ తేది వరకు దోమల మందు స్ప్రేయింగ్ పనులు మొదటి విడతగా పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు ఇప్పటివరకు జిల్లాలో 40 శాతం పనులు పూర్తికావడం జరిగిందన్నారు. ప్రస్తుతం చింతపల్లి ఏజెన్సీ లోనీ తాజంగి, గూడెం కొత్తవీధి మండలాల్లో పెదవలస గ్రామాల్లో స్ప్రేయింగ్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. గురువారం చింతపల్లి మండలం తాజంగి గ్రామం లో జరుగుతున్న స్ప్రేయింగ్ పనులను పరిశీలించామన్నారు. జిల్లా మలేరియా అధికారి తులసి, చింతపల్లి ఏజెన్సీ లో చింతపల్లి ,సీలేరు మలేరియా సబ్ యూనిట్ పరిధిలో ఉన్న గ్రామాలలో శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు.జిల్లాలో మొదటి విడత ఏ సి ఎం 5%స్ప్రేయింగ్ పనులు జరుగుతున్న విధానంను దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి ని సందర్శించి సూపరింటెండెంట్ డాక్టర్ పి ఇందిరా ప్రియాంక తో మాట్లాడారు.పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన లో ఫ్రైడే, డ్రైడే కార్యక్రమంలో భాగం గా ఇంటింటికీ వెళ్లి దోమలు నిల్వ ఉండే ప్రదేశాలను ఆమె పరిశీలించారు ఈ పర్యటనలో అసిస్టెంట్ మలేరియా అధికా రులు సి హెచ్ సత్యనారాయణ, జి నీలకంఠంనాయుడు, సబ్ యూనిట్ అధికారులుఆర్.కన్నబాబు, బి.చిట్టిబాబు, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ శ్రీనివాసరావు , ఎంటిఎస్ లు శ్రావణి ,యుగంధర్ తో పాటు వైద్య సిబ్బంది, ఆశాకార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసమే ప్రజా దర్బార్

ఎమ్మెల్యే జగదీశ్వరి

విశాలాంధ్ర- గుమ్మలక్ష్మి పురం: ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రజా దర్బార్ కు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి తమ సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. సమస్యలు విన్న ఎమ్మెల్యే సమస్యల గురించి సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. సమస్యలు త్వరగా పరిష్కరించడానికి నా వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, నాయకులు మరడాన తవిటినాయుడు, రామారావు, చిన్న, సుబ్బలక్ష్మి, తదితరులు ఉన్నారు.

వివో ఏలకు అవగాహన సమావేశం



విశాలాంధ్ర-వీరఘట్టం: వీరఘట్టం మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఆధ్వర్యంలో శుక్రవారం వివో ఏ లకు సంఘసభ్యుల వార్షిక జీవనోపాదుల తయారీలో అవగాహణ కల్పించడం జరిగినవి.ప్రతి ఇంటినుండి ఒక మహిళా ఎంటర్ప్రె నుర్ (వ్యాపారవేత్త)ను తయారుచేయాలని.శ్రీనిధి సిఐఎఫ్, బ్యాంకు లింకేజ్ లు వంటి నిధులను ఉపయోగించేవిధానం మొబైల్ బుకింగ్ లోకోల్ యాప్ లలో సభ్యుల వివరాల నమోదు ,మొదలగు అంశాల ను ఏ విధం అప్లోడ్ చేయాలో వంటి విషయాలపై అవగాహన జరిగింది దీనిలో ఎంఎంఎస్ అధ్యక్షురాలు కే లలితమ్మ, ఏపీఎం కె.రాము గారు.ఈసీ సభ్యులు ఎమ్మెస్ సిబ్బంది, విఓఏ లు పాల్గొన్నారు.